క్లుప్తంగా

అగ్నిప్రమాద బాధితులకు సాయం



బాధితులకు వంట సామగ్రి, దుప్పట్లు పంపిణీ చేస్తున్న రెడ్‌క్రాస్ సభ్యులు

శ్రీశైలంప్రాజెక్ట్: శిఖరేశ్వరం చెంచుగిరిజన గూడెంలో రెండు వారాల క్రితం జరిగిన అగ్ని ప్రమాదంలో రెండు గుడిసెలు పూర్తిగా దగ్ధమైన విషయం తెలిసిందే. ఆదివారం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ తరుపున బాధిత కుటుంబాలకు వంటసామగ్రి, దుప్పట్లు, బట్టలను అందజేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ నాగేషయ్య, సభ్యులు రవికుమార్, సోమిశెట్టి మల్లికార్జున, ఎస్ భాస్కర్, గిరిజన సంఘం నాయకుడు వై.ఆశీర్వాదం, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

అమ్మవారికి పల్లకీ సేవ



స్వామిఅమ్మవార్లకు పూజలు చేస్తున్న అర్చకులు

శ్రీశైలంటెంపుల్: శ్రీభ్రమరాంబామల్లికార్జున స్వామివార్ల ఉత్సవమూర్తులకు ఆదివారం సందర్భంగా అమ్మవారి ఆలయ ప్రాంగణంలో పల్లకీ సేవ నిర్వహించారు. ముందుగా ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీలో ఉత్సవమూర్తులను ఆశీనులుగావించి వేదమంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు చేసి, మేళతాళాలతో ఆలయ ప్రదక్షిణ చేశారు. పూజా కార్యక్రమాల్లో దేవస్థాన అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

ఘనంగా వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవం



అలంకరణలో వాసవీ కన్యకా పరమేశ్వరిదేవి

నందికొట్కూరు: పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరిదేవి ఆలయంలో అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని ఆదివారం భక్తులు ఘనంగా జరుపుకున్నారు. వాసవీ కన్యకా పరమేశ్వరిదేవిని భక్తులు ప్రత్యేకంగా అలంకరించారు. ఆర్యవైశ్య భక్తులు విశేషంగా మెట్ల పూజా కార్యక్రమం, అభిషేకములు చేపట్టారు. సోమవారం ఉదయం అమ్మవారి ఆలయంలో కన్యకా పరమేశ్వరిదేవి మూల విగ్రహానికి అభిషేకములు, పూలాభిషేకములు, వాసవీ హోమం నిర్వహిస్తునట్లు ఆర్య వైశ్య సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నాగసత్యనారాయణ తెలిపారు. వాసవి సేవల అధ్యక్షుడు గ్రంథి కృష్ణమూర్తి, మహిళా భక్తులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం స్వాధీనం

కొత్తపల్లి: అక్రమంగా మద్యం అమ్ముతుండగా 63 క్వాటర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఆత్మకూరు ఎక్సైజ్ సీఐ కిశోర్ ఆదివారం తెలిపారు. కొత్తపల్లి మండల పరిధిలోని శివపురం గ్రామంలో ముగ్గురు వ్యక్తులు అక్రమంగా మద్యం అమ్ముతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు ఎక్సైజ్ ఎస్ఐలు జగదీష్, వీరస్వామి సిబ్బందితో కలసి దాడులు నిర్వహించారన్నారు. దాడుల్లో ముగ్గురి నుంచి 63 క్వాటర్ బాటిళ్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

వంట సామగ్రి వితరణ



చెంచులకు వంట సామగ్రి అందజేస్తున్న దృశ్యం

శ్రీశైలం: శ్రీశైల శిఖరేశ్వర ఆలయానికి సమీప అటవీ మార్గంలో ఉన్న ఇష్టకామేశ్వరి ఆలయం వద్ద భోజన సౌకర్యాన్ని కల్పిస్తున్న చెంచులకు వంట సామగ్రిని కొందరు భక్తులు ఆదివారం వితరణ చేశారు. గుంటూరు హోటల్ అసోసియేషన్ శ్రీశైలానికి చెందిన మిత్రుల బృందంతో పాటు పదవీ విరమణ చేసిన అటవీశాఖ అధికారులు కొందరు గతంలో ఒకసారి శ్రీశైలం వచ్చినప్పుడు చెంచుల కోసం ఏదైనా చేయాలనుకున్నారు. ఈ మేరకు మిత్రులందరి సహకారంతో సుమారు రూ.2లక్షల విలువైన స్టీల్ గ్లాసులు, ప్లేట్లు, స్టీల్ టేబుల్స్, కుర్చీలు గ్యాస్ స్టవ్‌లు, సిలిండర్లు మొత్తం మీద పూర్తి స్థాయిలో వంట సామగ్రిని ఇష్టకామేశ్వరిలో ఉన్న చెంచుగూడెం వారికి అందజేశారు.

బొల్లవరంలో తాగునీటి సమస్య

మహానంది: మండల పరిధిలోని బొల్లవరం గ్రామంలో తాగునీటికి సమస్య తలెత్తింది. గ్రామంలోని ఈశ్వర, రామాలయం వద్ద ఉన్న బోరు రెండు వారాల నుంచి పనిచేయడం లేదు. దీంతో పాటు ఎంపీయూపీ పాఠశాల వద్ద డ్రైనేజీ కాలువ ఏర్పాటు కోసం గుంత తీయడంతో తాగునీటి పైప్‌లైన్ దెబ్బతింది. దీంతో కుళాయిలకు తాగునీరు సరఫరా కావడంలేదని కాలనీ వాసులు వాపోతున్నారు. అధికారులు స్పందించి త్వరితగతిన మరమ్మతులు చేపట్టి తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.



ఆర్డీఓ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న ఆర్డీఓ నాగజ్యోతి



డీఎస్పీ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న డీఎస్పీ రామంజినాయక్



మున్సిపల్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఆసియామారూఫ్



దేవస్థానంలో చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు



శ్రీశైలం దేవస్థానంలో జెండాకు వందనం చేస్తున్న ఈఓ శ్రీనివాసరావు

మువ్వన్నెల రెపరెపలు

- ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవం
- ప్రభుత్వ, పార్టీ కార్యాలయాల్లో, పాఠశాలల్లో వేడుకలు
- జాతీయ జెండాను ఆవిష్కరించిన అధికారులు



జెండా వందనం చేస్తున్న వన్‌టౌన్ సీఐ ప్రసాదరావు



జెండా ఎగురవేస్తున్న మిడుతూరు తహసీల్దార్ శ్రీనివాసులు



త్రివర్ణ పతాక అలంకరణలో దర్శనమిచ్చిన పార్నపల్లి ఆరోగ్య ప్రదాయ స్వామి వారు

ఆత్మకూరు: గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆదివారం వాడవాడలో జాతీయ పతాకం రెపరెపలాడింది. పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం వద్ద ఆర్డీఓ నాగజ్యోతి, డీఎస్పీ కార్యాలయం వద్ద డీఎస్పీ రామాంజినాయక్, మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ చైర్‌పర్సన్ ఆసియామారూఫ్, ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీడీఓ నాగభూషణంశెట్టి, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ రత్నరాధిక, పోలీస్‌స్టేషన్ వద్ద సీఐలు రాము, సురేష్‌కుమార్‌రెడ్డి, ఆర్టీసీ డిపో ఎదుట డీఎం వినోద్‌కుమార్, డీఎఫ్ఓ కార్యాలయంలో డీఎఫ్ఓ సాయిబాబా, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్‌రిజిస్ట్రార్ ఖాన్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద హెచ్‌ఎం నాగరాజు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ రఘురామాచార్యులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ పద్మావతిబాయి, కస్తూర్బా పాఠశాలలో ప్రిన్సిపాల్ శ్యామలతో పాటు మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు.

శ్రీశైలం దేవస్థానంలో..

శ్రీశైలంటెంపుల్: శ్రీశైలం దేవస్థానంలో 76వ గణతంత్రదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. దేవస్థాన పరిపాలనా కార్యాలయ భవనం ప్రాంగణంలో ఈఓ ఎం.శ్రీనివాసరావు జాతీయ పతాకావిష్కరణ చేశారు. అనంతరం జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పుష్పమాలను అర్పించారు. అనంతరం దేవస్థాన రక్షణ సిబ్బంది, దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్, హోంగార్డ్స్ సిబ్బంది పతాక వందనం చేశారు.



వెలుగోడులో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ శ్రీనివాస గౌడ్

శ్రీశైలంప్రాజెక్ట్: శ్రీశైలం మండల కేంద్రమైన సుండిపెంటలో గ్రామసచివాలం-1లో ఐటీడీఏ పీఓ వెంకటశివప్రసాద్ జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. డ్యాం సర్కిల్ కార్యాలయంలో ఎస్ఈ శ్రీరామచంద్ర మూర్తి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో డాక్టర్ సోహైల్, డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డా.పి.హుస్సేన్‌బాషా, బస్టాండ్‌లో కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ నాయకుడు ఏఎస్.ఇస్మాయిల్ జాతీయ జెండాను ఎగురవేశారు.

శ్రీశైలం: వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో సీఐ ప్రసాద్ రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా ఆయా పాఠశాలల వద్ద ప్రధానోపాధ్యాయులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు

వెలుగోడు: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాసగౌడ్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ మధుసూదన్ రెడ్డి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ విష్ణు నారాయణ, విద్యుత్ కార్యాలయంలో ఏఈ రవీంద్ర నాయక్, గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ కార్యదర్శి సుంకన్న, మండల వ్యవసాయ కార్యాలయం నందు ఏవో పవన్ కుమార్, లిటిల్ ఏంజెల్స్ పాఠశాలలో కరస్పాండెంట్ ఇమ్మానియేల్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

బండి ఆత్మకూరు : మండల కేంద్రంలో ఎంపీడీఓ ఎం.దస్తగిరి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. అలాగే పార్నపల్లి గ్రామంలో వెలసిన ఆరోగ్య ప్రదాయ స్వామి వారికి త్రివర్ణ పతాక రూపంలో అలంకరించి గ్రామస్తులు తమ దేశ భక్తిని చాటుకున్నారు.

మహానంది: మహానంది పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రామ్మోహన్‌రెడ్డి, మహానంది దేవస్థానం కార్యాలయంలో ఏఈఓ వై.మధు, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ మహమ్మద్ దౌలా, విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈ ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. మహానంది గిరిజన ఆశ్రమ పాఠశాలలో ప్రిన్సిపాల్ అంబమ్మ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఎస్ఐ రామ్మోహన్‌రెడ్డి పాల్గొని విద్యార్థులకు గ్లాసులు, ప్లేట్లు పంపిణీ చేశారు.



సుండిపెంటలో గణతంత్ర వేడుకల్లో ఐటీడీఏ పీఓ శివప్రసాద్



మహానందిలో విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేస్తున్న ఎస్ఐ రామ్మోహన్‌రెడ్డి



జూపాడుబంగ్లాలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ చంద్రశేఖర్‌నాయక్

ఘనంగా గణతంత్ర దినోత్సవం

నందికొట్కూరు: ఎంతో మంది త్యాగాలతో భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని మున్సిపల్ కమిషనర్ బేబి అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ బేబి, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాసులు, కోర్టు ఆవరణలో జూనియర్ సివిల్ జడ్జి దివ్య, ఎంపీడీఓ సుబ్రమణ్య శర్మ, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం పార్వతి, పోలీసు స్టేషన్‌లో సీఐలు ప్రవీణ్ కుమార్‌రెడ్డి, సుబ్రమణ్యం, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు.

ఎగరని జాతీయ జెండా

పట్టణంలోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్యాలయం, సబ్ ట్రెజరర్ కార్యాలయం, ఆర్‌అండ్‌బీ కార్యాలయం, హౌసింగ్ కార్యాలయాల వద్ద గణతంత్ర దినోత్సవం రోజు జాతీయ జెండాను ఎగురవేయలేదు.

కొత్తపల్లి: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఉమారాణి, ఎంపీడీఓ కార్యాలయ అవరణలో ఎంపీడీఓ మేరి, ఎంపీపీ కుసుమలత, జెడ్పీటీసీ సోమల సుధాకర్ రెడ్డి, పోలీసు స్టేషన్లో ఎస్ఐ కేశవ, కేజీబీవీలో ప్రిన్సిపాల్ కృష్ణాబాయి, వైద్యశాలలో వైద్యాధికారులు దీపా నాగవేణి, మహమ్మద్ బేగ్, ఎమ్మార్సీ భవనంలో ఎంఈఓ - 2 ఇనాయతుల్లాల మువ్వన్నెల జెండాను ఎగురవేశారు.

జూపాడుబంగ్లా: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ చంద్రశేఖర్‌నాయక్, ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీడీఓ గోపికృష్ణ, పోలీసుస్టేషన్ వద్ద ఎస్ఐ లక్ష్మీనారాయణ, హాస్టల్ వద్ద వార్డెన్ ఉమాదేవి, ఎస్ఓ యశోద, ప్రిన్సిపాల్ రమేష్, సత్యనారాయణమూర్తి, ఎంఈఓ చిన్నమద్దిలేటి ఉన్నత పాఠశాలల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

పాములపాడు: గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎంపీడీఓ చంద్రశేఖర్, డిప్యూటీ తహసీల్దార్ పఠాన్ బాబు, ఎస్ఐ సురేష్‌బాబు ఆయా శాఖల కార్యాలయాల వద్ద, గ్రామ సచివాలయాల వద్ద సర్పంచులు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమాల్లో ఎంపీపీ తొగురు సరోజినీ వర్ధినియ, కో ఆపెడ్‌సభ్యుడు ముర్తుజావలి తదితరులు పాల్గొన్నారు.

పగిడ్యాల: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శివరాముడు, ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీడీఓ సుమిత్రమ్మ, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ సుభాన్, గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద పంచాయతీ కార్యదర్శులు పతాకావిష్కరణ చేశారు. అలాగే ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ సుజన, కస్తూర్బాలో ప్రత్యేక అధికారి ఉష, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ రమణమ్మ, ముచ్చుమర్రి పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ శరత్‌కుమార్‌రెడ్డి జెండాను ఎగరవేసి గణతంత్ర దినోత్సవ విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమాల్లో ఎంపీపీ మండ్ల మల్లేశ్వరి, జెడ్పీటీసీ పుల్యాల దివ్య, సర్పంచ్ పెరుమాళ్ల శేషన్న పాల్గొన్నారు.

మిడుతూరు: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాసులు, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ఓబులేసు, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ దశరథరామయ్య, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ శంకర్ నాయక్, మండల సమాఖ్య భవనంలో వెలుగు ఏపీఎం సుబ్బయ్య, సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో వార్డెన్ రవికుమార్, ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపల్ సలీం బాషా, స్థానిక జెడ్పీ పాఠశాలలో హెచ్‌ఎం సాయి తిమ్మయ్య, ఎంఆర్సీ భవనంలో ఎంఈఓ శ్రీనాథ్, ఏఓ కార్యాలయంలో ఏఓ పీరునాయక్ మువ్వన్నెల జెండా ఎగురవేశారు.



నెహ్రూనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో భరతమాత వేషధారణలో చిన్నారులు



పగిద్యాల తహసీల్దార్ కార్యాలయం వద్ద జెండాను ఎగరవేస్తున్న తహసీల్దార్ శివరాముడు



స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో వేంపెంట విద్యార్థులు



కొత్తపల్లిలో జెండా ఎగుర వేస్తున్న తహసీల్దార్ ఉమారాణి



జాతీయ జెండాను ఎగురవేస్తున్న నందికొట్కూరు సీనియర్ సివిల్ జడ్జి



నందికొట్కూరు మున్సిపల్ కార్యాలయంలో అంబేద్కర్, గాంధీ చిత్ర పటాలకు నివాళి

ఉద్యమాలకు సిద్ధం కావాలి



పటేల్ సెంటర్‌లో రాస్తారోకో చేస్తున్న నాయకులు

నందికొట్కూరు: వ్యవసాయ రంగాన్ని కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా పోరాటానికి సిద్ధం కావాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నరసింహులు పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని సీపీఐ ఎంఎల్‌న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయం నుంచి పటేల్ సెంటర్ వరకు రైతులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. పటేల్ సెంటర్‌లో గంట పాటు రాసారోకో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రైతాంగానికి కనీస మద్దతు ధర చట్టం తెస్తామని చెప్పి మూడో సారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ఎనిమిది నెలలు గడుస్తున్నా ఇంత వరకు ఆచరణలో పెట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు గోపాల్, శివ, ఎల్లనాయుడు, పుల్లన్న, ఉస్మాన్, శ్రీనివాసులు, జాకీర్, స్వామిదాసు, గోవిందు, శేఖర్, తిమ్మన్న, తదితరులు పాల్గొన్నారు.

రైతుల అప్పులను రద్దు చేయాలి

పాములపాడు: రైతుల పై ఉన్న అన్ని రకాల అప్పులను రద్దు చేయాలని రైతు సంఘం జిల్లా నాయకుడు రామేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో రైతులు, కార్మికులతో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఏడాది పాటు సాగిన రైతు ఉద్యమం సందర్భంగా రాత పూర్వకంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను గాలికి వదిలేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన సహకార చట్టం, వ్యవసాయ సాంకేతిక చట్టం మొత్తం రైతాంగాన్ని కార్పొరేట్ కంపెనీల పెత్తనం కిందకు తెచ్చేందుకు చేసినవేనని ఆరోపించారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వెంకటేశ్వరరావు, బాలయ్య, రాజు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నేటి నుంచి ప్రత్యేక ఆధార్ క్యాంపులు

జూపాడుబంగ్లా: మండలంలో ఈనెల 27 నుంచి 30తేదీ వరకు నాలుగు రోజుల పాటు ప్రత్యేక ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీఓ గోపికృష్ణ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 27న పారుమంచాల సచివాలయంలో, 28న తంగడంచ అంగన్‌వాడీ కేంద్రం-3 వద్ద, 29న మండ్లెం అంగన్‌వాడీ కేంద్రం -3, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వద్ద, 30న తర్తూరు గ్రామసచివాలయంలో ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాల్లో ముందురోజు పంచాయతీ కార్యదర్శులు దండోరా వేయించి ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు విషయాన్ని గ్రామ ప్రజలకు తెలియజేయాలన్నారు. సచివాలయ డిజిటల్ అసిస్టెంటు, మహిళా పోలీసు, కార్యదర్శి దగ్గరుండి ఆధార్ నమోదు ప్రక్రియ వేగవంతం అయ్యేలా చేయాలన్నారు. రోజుకు వంద మందికి తగ్గకుండా ఆధార్ నమోదు చేయించాలని ఎంపీడీఓ ఆదేశించారు. బాలఆధార్ నమోదు తోపాటు స్కూలు, కాలేజీ విద్యార్థులతో పాటు గ్రామస్తుల ఆధార్ నమోదు, చేర్పులు, మార్పులను చేయాలని సూచించారు.

కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొడదాం



ర్యాలీలో మాట్లాడుతున్న ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి

ఆత్మకూరు: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొడదామని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి ఎ.రాజశేఖర్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు యేసురత్నం పిలుపునిచ్చారు. ఆదివారం రైతు సంఘాలు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రైతులు, కార్మికులు మార్కెట్ యార్డు నుంచి నంద్యాల టర్నింగ్ వరకు ట్రాక్టర్లు, బైకు ర్యాలీ నిర్వహించారు. వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు కొమ్ము కాస్తుందని, వీటిని తిప్పి కొట్టాలన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్ కమిటీ చట్టానికి సవరణలు చేసి నేషనల్ ఫ్రేం వర్క్ విధానం పేరుతో మార్కెట్‌లను, కో ఆపరేటివ్ వ్యవసాయం పేరుతో భూములను కార్పొరేట్లకు అప్పజెప్పేందుకు యత్నిస్తోందన్నారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి సుధాకర్, సీఐటీయూ పట్టణ కార్యదర్శి రామ్‌నాయక్, ఉపాధ్యక్షులు రణధీర్, రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు మాబాషా, వీరన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు స్వాములు, ప్రజా సంఘాల నాయకులు సురేంద్ర, భాస్కర్, సి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అండర్‌పాస్ ఎత్తు పెంచాల్సిందే



నిర్మాణంలో అండర్‌పాస్ వంతెన వద్ద ధర్నా చేస్తున్న ప్రజలు

పాములపాడు: పాములపాడు-చెలిమిల్ల గ్రామాల మధ్య నేషనల్ హైవే 340సీ నిర్మాణ పనుల్లో భాగంగా చేపట్టిన అండర్‌పాస్ వంతెన ఎత్తు పెంచాల్సిందేనని సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు రామేశ్వరరావు అన్నారు. ఆదివారం మండలంలోని చెలిమిల్ల, లింగాల గ్రామ ప్రజలతో కలిసి పనులను అడ్డుకొని, ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పాములపాడు మండలంతో పాటు కొత్తపల్లి మండల ప్రజలు ఈ రహదారిలో రాకపోకలు సాగిస్తుంటారన్నారు. ఈ ప్రాంత రైతాంగం ధాన్యం తరలించేందుకు ప్రస్తుతం నిర్మాణం చేపడుతున్న ఎత్తుతో సమస్యలు ఉత్పన్నమవుతాయన్నారు. తప్పని సరిగా వంతెన ఎత్తు పెంచడంతో పాటు సర్వీసు రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ సురేష్ బాబు అక్కడకు చేరుకొని వారితో మాట్లాడారు. సంబంధిత శాఖా అధికారులకు వినతి పత్రాలు అందజేసి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకునేలా కోరాలని చెప్పారు.

ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేసే కుట్ర



అంబేద్కర్ విగ్రహం వద్ద కార్మికుల నిరసన

శ్రీశైలంప్రాజెక్ట్: రాష్ట్రంలోని ప్రభుత్వరంగ సంస్థలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేసి కార్మికులను బజారుపాలు చేస్తున్నాయని ఏఐటీయూసీ నాయకులు కె.నాగిరెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగుగా విభజించి ఆఖరికి కార్మికుల సమస్యలను తెలియజేసే సార్వత్రిక సమ్మెను నిషేధించడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి ఆయా ఆస్తులను కార్పొరేట్ సంస్థలకు కట్ట బెట్టే కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. అనంతరం సుండిపెంటలో కార్మికులు స్వామిరెడ్డి భవన్ నుంచి అంబేడ్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వినతిపత్రాలను అంబేడ్కర్ విగ్రహం వద్ద ఉంచారు. కార్యక్రమంలో నాయకులు డి.ఓబులయ్య, అనిల్‌కుమార్, శంకర్, మత్తేష్, ప్రసాద్, అన్వర్‌బాషా, పులిరాజు తదితరులు పాల్గొన్నారు.